632) కన్నడగౌళ

ప॥ సరవులు దెలియగ జనుగాకా। పరమార్థములో భంగము గలదా॥

చ॥ హరి స్వతంత్రుడట హరిసంకల్పము। విరసంబౌనా విశ్వమున।
సరవి బ్రపంచపుసకలమతంబులు। వరుస నెంచ గొందువలు మఱికలవా॥

చ॥ యితడు పూర్ణుడట యితనివిహారము। వెదకగవలెనా వేమరును।
కతకరచినయీాకన్ను లెదిటివే। మతి దోఁచీ నిక మఱుగులు గలవా॥

చ॥ అంతరాత్మయట ఆతని వేరే। చింతించవలెనా సిలుగులను।
చెంతనే యిదివో శ్రీవేంకటేశుడు। యెంతదెలిపినా యితరము గలదా॥